ప్రజాశక్తి
బుధవారం 6 సెప్టెంబర్ 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

విజయవాడలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

ఉత్తమ సమాజానికి ఉపాధ్యాయులే కీలకం

ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు డిల్లీరావు, రాజాబాబు **గురువులకు సత్కారం**

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్, కలెక్టరేట్ (కృష్ణా) : ఉత్తమ సమాజ నిర్మాణంలో మూల స్థంబాలు లాంటి వారు ఉపాధ్యాయులని, అజ్ఞాన చీకటిని తొలగించి జ్ఞాన జ్యోతిని ప్రసాదిస్తూ విద్యార్థుల భవిష్యత్‌ను కాంక్షించి నిరంతరం తపించే ఉపాధ్యాయులను గౌరవించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రాజాబాబు అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయా జిల్లాల విద్యా శాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విజయవాడ గవర్నర్‌పేటలోగల మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ ముఖ్య అతిథిలుగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయలకు పురస్కారాలను అందజేశారు. అలాగే మచిలీపట్నం జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పాల్గొన్నారు. ముందుగా వారు మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన కార్యక్రమంలో 48 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సర్టిఫికేట్లు, మెమోంటో, దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి ఎనలేని సేవలు అందించారన్నారు. మోక్షగుండం విశ్వేస్వరయ్య, పివి నరసింహారావు, జిడి కృష్ణమూర్తి, శ్రీఎన్‌రావు, వంటి మేధావులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దాడంలో ఉపాధ్యాయులు మరింత భాగస్వామ్యులు కావాలన్నారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సివి రేణుక అధ్యక్షతన జరిగిన గురుపుజోత్సవ కార్యక్రమంలో నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటి మేయర్లు అవుతు శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గ కార్పొరేషన్ చైర్మన్లు పి. గౌతమ్‌రెడ్డి, అడపా శేషగిరి, గౌస్ మోహిద్దీన్, షెక్ ఆసిఫ్, టి. శ్రీకాంత్, మనోజ్ కొఠారి, విద్యా శాఖ సహాయ సంచాలకులు కె.విఎన్ కుమార్, డిప్యూటి డిఇవో కుంబ రవికూమార్ పాల్గొన్నారు.

మచిలీపట్నంలో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

భూముల రీ సర్వే పూర్తయ్యేదెప్పుడో ?

- రీ సర్వే గ్రామాలు 502 విస్తీర్ణం 8.83 లక్షల ఎకరాలు
- రెండు దశల్లో 154 గ్రామాలు, 1,36, 944 ఎకరాల్లో సర్వే
- మూడో దశలో 136 గ్రామాలు డిసెంబర్‌కల్లా పూర్తికి ప్రణాళికలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా నిర్వహిస్తున్న భూముల రీ సర్వే ప్రక్రియ వేగంగా ముందుకు సాగడం లేదు. జిల్లాలోని 502 గ్రామాల్లో 8,83,440 ఎకరాల్లో రీ సర్వే నిర్వహించాల్సి ఉండగా, 19 నెలల్లో 154 గ్రామాల్లో మాత్రమే పూర్తయింది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మూడో దశలో మరో 136 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడానికి జిల్లా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. అయితే మిగిలిన 212 గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియ ఎప్పటికి పూర్తవుతోందో తెలియని పరిస్థితి నెలకొంది.

భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం 100 సంవత్సరాల తర్వాత భూముల రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు చెబుతోంది. తొలుత జిల్లాలోని పైలెట్ గ్రామాల్లో, ఆ తర్వాత మొదటి దశలో 103 గ్రామాల్లో 78,100 ఎకరాలు, రెండో దశలో 62 గ్రామాల్లో రీసర్వే నిర్వహించాల్సి ఉంది. అయితే 51 గ్రామాల్లో 58,844 ఎకరాల విస్తీర్ణంలో సర్వేను పూర్తి చేశారు. రీ సర్వే పూర్తయిన గ్రామాలకు 13 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. రెండో దశలో మిగిలిన 11 గ్రామాలతోపాటు మరో 125 గ్రామాల్లో రీ సర్వేను డిసెంబర్ నాటికి పూర్తి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. సర్వే నిర్వహించాల్సిన గ్రామాల్లోని రెవెన్యూ రికార్డులను ప్యూరిఫికేషన్ (స్వచ్ఛీకరణ) పూర్తి చేశారు. ఆయా గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్ ఫ్లయింగ్ పూర్తవ్వడంతో ఆర్థోరిక్టిపై ఇమేజ్ (ఒఆర్‌ఐ)లు సిద్ధం చేశారు. ఆయా గ్రామల్లో గ్రౌండ్ ట్రూతింగ్ (భూ యజమాని డాక్యుమెంట్ల పరిశీలన), గ్రౌండ్ వాలిడేషన్ (భూమి విస్తీర్ణం నిర్ధారణ) ప్రక్రియను నిర్వహిస్తున్నారు.

399 విలేజ్ సర్వేయర్లు

రీ సర్వేలో డ్రోన్ ఫ్లేయింగ్ ప్రక్రియ 502 గ్రామాల్లో పూర్తయింది. 357 గ్రామాలకు సంబంధించిన ఆర్థోరిక్టిపై ఇమేజ్ (ఒఆర్‌ఐ)లు సిద్ధం చేశారు. రీ సర్వే నిర్వహించాల్సిన గ్రామాల్లో 399 విలేజ్ సర్వేయర్లు, 25 మంది మండల సర్వేయర్లు గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడిటేషన్ నిర్వహిస్తున్నారు. అభ్యంతరాల పరిశీలనకు డిప్యూటీ తహాశీల్దార్లను నియమించారు. మొత్తం ప్రక్రియను తహసీల్దార్లు పర్యవేక్షిస్తున్నారు.

లోపాలు రైతులకు శాపాలు

కార్సు పరిజ్ఞానంతో ఉపగ్రహ అనుసంధానంతో డిఫెన్స్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (డిజిబిఎస్) ద్వారా

నిర్ణీత భూముల హద్దుల్లో అంగుళం తేడా లేకుండా ఉండేందుకు రీ సర్వేకు రూపకల్పన చేసినట్లు ప్రభుత్వం చెబుతోంది. అయితే పలు ప్రాంతాల్లో భూముల విస్తీర్ణంలో వ్యత్యాసాలు చోటు చేసుకుంటున్నాయి. రైతుల వద్ద అంగీకార పత్రాలు తీసుకున్న తర్వాత పలువురు రైతులకు సంబంధించిన పాస్ బుక్‌లలో తప్పులు దొర్లాయి. లోపాల సవరణకు వందలమంది రైతులు జిల్లా అధికారులు చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చింది.

దుర్గాఘాట్ తెరిచేందుకు గ్రీన్ సిగ్నల్

- జిల్లా అధికారుల చొరతో పునరుద్ధరణకు నిర్ణయం
- వరదలు, కోవిడ్ కారణంగా ఐదేళ్లుగా మూసివేత

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

కనకదుర్గ ఆలయానికి ఎదురుగా కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రసిద్ధ దుర్గా ఘాట్ మళ్లీ భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు అందుబాటులోకి తీసుకొని రానున్నారు. భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌ను దష్టిలో ఉంచుకుని కనక దుర్గ ఆలయ యంత్రాంగం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. దుర్గా ఘాట్ అంశం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు దృష్టికి వచ్చింది. దీనిపై ఇరిగేషన్, దుర్గ గుడి అధికారులతో ఇటీవల ఆయన చర్చించారు. యాత్రికుల కోసం ఘాట్‌ను తెరిపించాలని పట్టుబట్టినట్లు తెలిసింది. ఆయన ఆదేశాల మేరకు ఘాట్‌ను మళ్లీ అందుబాటులోకి తెచ్చేందుకు ఆయా శాఖలు అనుమతినిచ్చాయి. ఈ నేపథ్యంలో దుర్గా ఘాట్ తిరిగి అందుబాటులోకి రానుంది. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి స్నాన ఘట్టాన్ని త్వరలో తెరవాలని నిర్ణయించారు. మరో పది రోజుల్లో పూర్తి స్థాయిలో దుర్గా ఘాట్‌ను భక్తులకు చేరువ చేయనున్నారు. వాస్తవానికి దుర్గా ఘాట్‌లో పవిత్ర స్నానం ఆచరించడం అనేది అత్యంత పవిత్రమైన విషయంగా భక్తులు భావిస్తారు. దుర్గమ్మ దర్శనానికి ముందుకు దుర్గా ఘాట్‌లో స్నానం ఆచరించడం భక్తులకు గొప్ప సెంటిమెంట్. అమ్మవారి దర్శనం కోసం వచ్చే 90 శాతం మంది యాత్రికులు దుర్గాఘాట్‌లో స్నానాలు ఆచరిస్తుంటారు. కానీ దురదష్టవశాత్తు వివిధ కారణాల వల్ల గత కొన్ని ఏళ్లుగా దీనిని మూసి వేశారు. ప్రధానంగా కోవిడ్ మహమ్మారి ప్రభావంతో పాటుగా గత ఐదేళ్లుగా సంభవిస్తోన్న వరదల కారణంగా దుర్గా ఘాట్ భక్తులకు అందుబాటులో లేకుండా పోయింది. ఈ ప్రభావం కారణంగా కృష్ణా నదితో పాటు దుర్గాఘాట్‌లో స్నానాలు చేయకూడదని పోలీసులు, నీటిపారుదల శాఖ ఆంక్షలు విధించింది. దీంతో భక్తులు అయిష్టంగానే షవర్ బాత్‌తో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. దీని కోసం సుమారు 100 షవర్‌లను ఏర్పాటు చేశారు. అయితే గత కొన్నేళ్లుగా దుర్గాఘాట్‌ను తెరవాలని భక్తులు ఎన్నోసార్లు పట్టుబట్టినా సంబంధిత అధికారులు పక్కన పెట్టారు. అయితే ఈ దఫా మాత్రం గ్రీన్ సిగ్నల్ లభించింది. జిల్లా అధికారుల చొరవతో దుర్గా ఘాట్ భక్తుల కోసం తెరవనున్నారు.

మరో వైపు మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు చెబుతున్నారు. మొదటి దశలో అన్నదానం కాంప్లెక్స్, దుర్గాఘాట్, ప్రసాదం పోటు తదితర ముఖ్యమైన పనులను చేపట్టనున్నారు. దుర్గాఘాట్‌లో ఆలయ పరిశుభ్రత, ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

దుట్టా ఎటువైపు?

వార్త 6లో

కృష్ణాజిల్లా నూతన డిఆర్‌ఒగా వెంకట రమణ

- ఏలూరుకు వెంకటేశ్వర్లు, పశ్చిమ గోదావరికి ఎఫ్‌సిఒ ఉదయ్‌భాస్కర్ బదిలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కష్ణా), విజయవాడ : కృష్ణాజిల్లా నూతన రెవెన్యూ అధికారిగా పి.వెంకట రమణ నియమితులయ్యారు. అనకాపల్లి జిల్లా డిఆర్‌ఒగా ఉన్న ఆయనను కృష్ణా జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణాజిల్లా డిఆర్‌ఒగా ఉన్న ఎం.వెంకటేశ్వర్లును ఏలూరు జిల్లాకు బదిలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 35 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఈ బదిలీలు చోటుచేసుకున్నాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్ (ఎఫ్‌సిఒ) జె ఉదయ్‌భాస్కర్ పశ్చిమ గోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. 2021 నుంచి ఎఫ్‌సిఒగా ఉన్న ఆయన గతంలో సిసిఎల్‌ఎకు సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాలో సర్వే సెటిల్‌మెంట్ పనులను పర్యవేక్షించారు. పశ్చిమగోదావరి డిఆర్‌డిఎ పీడీగాను, అంతకు ముందు కృష్ణాజిల్లా మచిలీపట్నం ఆర్‌డిఒగానూ పనిచేశారు.

బదిలీపై వెళుతున్న ఎం.వెంకటేశ్వర్లు, జె.ఉదయభాస్కర్

గోడపత్రిక విడుదల చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్టీఆర్ జిల్లా విద్యారంగ అభివద్ధికై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపడుతున్న సంఘర్షణ సైకిల్ యాత్ర గోడపత్రికను స్థానిక బాలోత్సవ భవన్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల నుండీ అమలు చేస్తున్న పథకాలూ, సంస్కరణల వల్ల ప్రభుత్వ విద్య పటిష్టం కావడం లేదన్నారు. నాడు - నేడు ద్వారా నిర్మిస్తున్న భవనాలు ఇంకా పూర్తి కాలేదన్నారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో సమస్యలున్నాయని ఆయన విమర్శించారు. 'నాడు - నేడు' ఆర్భాటంగానే మిగిలిపోయిం దన్నారు. రెండో దశ పనుల పూర్తి కాకపోవడం వల్ల విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఎస్‌ఎఫ్‌ఐ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సోమేశ్వరావు మాట్లాడుతూ రాష్ట్రంలో డిగ్రీ విద్యలో (2023-24) విద్యా సంవత్సరానికి మైనర్, మేజర్ సింగిల్ సబ్జెక్టును ఎంపిక చేసుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ నిర్దేశించిందన్నారు. ఈ కార్యక్రమంలో లో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సోమేశ్వరవు, విజయవాడ నగర కార్యదర్శి మన్మధ, నగర అధ్యక్షులు కుమారస్వామి, నగర నాయకులు రాజు, రిజ్వన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రాష్ట్రంలో జగన్, కేంద్రంలో మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని ఉపాధి హామీ పథకం పనిదినాలు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు.

చెవిటికల్లులో పొలంబడి

ప్రజాశక్తి - కంచికచర్ల : వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా చెవిటికల్లు గ్రామంలో నందిగామ సహాయ వ్యవసాయ సంచాలకులు ఐకె.శ్రీనివాస్ మండల వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్ రైతులకు ప్రత్తిలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే మెళుకువలు సూచించారు. ప్రత్తిలో వచ్చే గులాబీ రంగు పురుగు ఉధతిని అరికట్టడానికి లింగాకర్షక బుట్టలు (ఫెరమోన్ ట్రాప్స్) ఏకరానికి 4 పెట్టాలని అలాగే రసం పీల్చే పురుగులు పచ్చదోమను తట్టుకోవడానికి కిలో విత్తనానికి 9.0 మిల్లీ లీటర్ల 1. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్ఎస్ లేదా తగినంత జిగురు కలిపి 5.0గ్రా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎస్ లేదా 5గ్రా తయోమిథాక్సికం 70 తో విత్తన శుద్ధి చేస్తే 30 రోజుల వరకు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చని తెలిపారు. తెల్లదోమను అరికట్టడానికి లీ.నీటికి 2 ఎంఎల్ ట్రైజోఫాస్ లేదా ప్రోఫెనోఫాస్ 5 ఎంఎల్ వేప నూనెను కలిపి ఆకుల అడుగుభాగాన పడేటట్లు పిచికారి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి మండల అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గారు సొసైటీ అధ్యక్షుడు మంగిశెట్టి పుల్లారావు సిబ్బంది పాల్గొన్నారు

ఆహా క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వైయస్సార్ చేయూత సహాయంతో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 5వ వార్డుకు సంబంధించిన జాస్మిన్ గ్రూప్ డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మహిళా సాధికారతే ధ్యేయంగా మహిళలను అన్నీ రంగాలలో ప్రోత్సహిస్తూ ప్రతి మహిళా తన కాళ్ళ మీద తాను నిలబడేలా వైయస్సార్ చేయూత ద్వారా చిరువ్యాపారాలు నిర్వహించుకోవాలి అనుకునే వారికి ఆహా క్యాంటీన్ మంచి శుభపరిణామంగా భావిస్తున్నానని, ఈ క్యాంటీన్లో పేదలకు అతి తక్కువ ధరలకే అల్పాహారం, భోజన సదుపాయం అందించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, మెప్మా టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ షేక్ మునీర, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజావైద్యశాల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కొండ ప్రాంతంలో ఉన్న ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని లక్ష్యంతో ప్రజా వైద్యశాల ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని హనుమాన్ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ కొనియాడారు. నగరంలోని చిట్టినగర్ నగరాల కళ్యాణ మండపంలో ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను అఖిలభారత శ్రీ హనుమాన్ దీక్ష సేవాసమితి పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన కూచిపూడి నత్యాలు పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రజా వైద్యశాల అధినేత డాక్టర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు ప్రముఖులను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ దీక్ష సేవా సమితి పీఠాధిపతులు స్వామీజీ దుర్గాప్రసాద్, ప్రజా వైద్య శాల అధినేత శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా వైద్యశాల

-కూచిపూడి నృత్య కళాకారులను సత్కరిస్తున్న ప్రజావైద్య శాల అధినేత శ్రావణ్‌కుమార్ తదితరులు

ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ పరిష్కరించుకొని ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకోవడం జరిగిందని చెప్పారు. ప్రజా వైద్యశాలలో రూ. 20 లకే వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. నూతనంగా ప్రజా వైద్యశాల ఆధ్వర్యంలో సిపీఆర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

విఓఎల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - విజయవాడ : మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్‌ని వెంటనేరద్దు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, మంగళవారం డిఆర్‌డిఎ పిడి శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ వెలుగు యానిమేటర్స్ (వి.ఒ.ఎ) ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎ.కమల మాట్లాడుతూ, వి.ఒ.ఎల ఉపాధిని దెబ్బతీసే, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రామ సమైక్యల మెర్జ్ ఆపాలని, అలా సంఘాలను విడగొట్టడం కలపడం లాంటి పనులు సెల్ఫ్ అధికారులే చేశారని, దీనివలన నేడు వేలాదిమంది విఒఎలకు ఉపాధి పోయే ప్రమాదం ఏర్పడిందని ఆమె ఆరోపించారు. సంఘాల మెర్జ్ పేరుతో విఒఎల ఉపాధికి నష్టం లేకుండా చూడాలని, విఓఎ నియామక తొలగింపులలో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని, రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని ఆమె అన్నారు. ఇప్పటివరకు 15 సంఘాలలోపు ఉన్న వివోఏలకు వేతనాలు చెల్లించకపోవడం సరైనది కాదన్నారు. విఒఎగా ఉపాధి కోల్పోయిన వారందరికీ ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వయసు పైబడిన వారికి, అనారోగ్యంతో

అధికారికి వినతిపత్రం ఇస్తున్న కమల, తదితరులు

ఉన్నవారికి, వారి కుటుంబ సభ్యులకు విఒఎగా అవకాశం కల్పించాలన్నారు. లోకో యాప్ వర్క్ కోసం, 5 జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని, మహిళా మార్టులలో, సరుకులు కొనుగోలుకై, టార్గెట్ ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని, కూరగాయలు, ఆకుకూరలు, విత్తనాలు, గొర్రెలు, మేకలు, కోళు ,, గేదలు, లాంటివి పొదుపు సంఘాల మహిళలతో, బలవంతంగా కొనిపించే పద్ధతి ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, స్వాతి, మాధవి, జ్యోతి, రజిని పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలపై ఉధృత ఆందోళన

తిరువూరు ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లు

చంద్రాల గ్రామంలో నిరసన చేస్తున్న ఆశా వర్కర్లు

విజయవాడ : హర్యానాలో ఆశా వర్కర్లు, టియు నాయకులపై అణచివేతను ఆపండంటూ సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.కమల డిమాండ్. ఈ సందర్భంగా ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా, అన్ని గ్రామీణ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద, ఆశ వర్కర్లు నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ హర్యానాలో సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు మరియు ట్రేడ్ యూనియన్ నాయకులపై, హర్యానాలోని బిజెపి ప్రభుత్వం కొనసాగిస్తున్న నిరంకుశ దౌర్జన్యాన్ని ఆమె ఖండించారు. ఆగస్టు 29న శాంతియుత ప్రదర్శనను కూడా అనుమతించకుండా, పోలీసుల అణచివేతను, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఆశా వర్కర్ల నాయకులు, మరియు సిఐటియు నాయకులను, హర్యానా పోలీసులు ఆగస్టు 27 నుండే అక్రమంగా నిర్బంధించడాన్ని బిజెపి ప్రభుత్వం దుర్మార్గతకు నిదర్శనమని విమర్శించారు. హర్యానా ఆశా వర్కర్స్‌పై ప్రభుత్వ దౌర్జన్యాలను, దమన కాండను వెంటనే ఆపాలని , హర్యానా ఆశా వర్కర్స్ సమ్మె డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ఆమె కోరారు.

తిరువూరు : హర్యానా రాష్ట్రంలో ప్రభుత్వం ఆశ వర్కర్లు సమ్మె డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు అధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మండలంలోని చౌటపల్లి, రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద సోమవారం ధర్నా నిర్వ హించారు. ఈసందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, కష్ణ వేణి, నిర్మల, వజ్రమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు, కంప్యూటర్ వితరణ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (తోసా) సభ్యులు స్థానిక జిల్లా పరిషత్ బాలికో ఉన్నత పాఠశా ల గ్రంథాలయానికి రూ.15 వేలు విలువైన ఇంటర్మీడి యట్ అకాడమీ పుస్తకాలను సోమవారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరాజుకు అందజేశారు. దీనితో పాటు రూ.50,000 విలువచేసే మోడరన్ కంప్యూటరును వితరణ చేశారు. పాఠశాలలో పదవ తర గతి చదివి మండల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని పిట్టాస్వార్తికి బోళ్ల బేబమ్మ జ్ఞాపకార్థం కుమారుడు రాంబాబు రూ.5116, ట్రిబుల్ ఐటీ సీట్ సాధించిన షేక్ ముబీనాకు రూ.2116 లు. చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో తోసా గౌరవ అధ్యక్షులు కలకొండ రవికుమార్, సభ్యులు కట్టోజు సతీష్, కంభం శ్రీనివాస్, కందుల రవికుమార్, నాళ్ళకాశి, వీరంకి చెన్నకేశవరావు, షేక్ రహీం పాల్గొన్నారు.

నేడు ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి - గంపలగూడెం: ఈనెల 6వ తేదీన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ద్విచక్ర వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్సై పి.రాంబాబు తెలిపారు. గత కొంతకాలం నుండి వివిధ కేసుల్లో నిలిచిపోయిన 51 ద్విచక్ర వాహనాలను ఈ పాటల్లో చూపించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు రూ.500లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనాలని రాంబాబు తెలిపారు.

మైలవరం : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను 6న స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహించను న్నట్లు మైలవరం ఎన్ఫోర్స్‌మెంట్ కార్యాలయ అధికారులు తెలిపారు. మైలవరంలో 12, ఎ.కొండూరు 2, విస్సన్నపేట 7 వాహనాలు వివిధపోలీస్ స్టేషన్లో సీజ్ చేసినట్లు తెలిపారు. ఎన్ఫోర్సెమెంట్ సూపరిండెంట్ ఇన్‌ఛార్జి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ వేలం పాట నిర్వహించ నున్నట్లు పాటదారులు పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

కంచికచర్లలో వర్షం

ప్రజాశక్తి కంచికచర్ల : అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి కంచికచర్ల పరిసర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిసింది. దాదాపుగా నెల రోజుల తర్వాత వర్షం కురవటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. నెల రోజులుగా వాతావరణం బెట్టకు వచ్చి తీవ్ర ఉబ్బతీసింది. దీంతో జనం అల్లాడి పోయారు. అలాగే వర్షం లేకీపోవటంతో ఈ ప్రాంతంలో సాగు చేసిన ప్రత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు బెట్టకొచ్చి గిడసబారిపోయాయి. ఒకదశలో వర్షం లేక, భూమిలో, పదును చాలక మొక్కజొన్న పంట పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని రైతులు ఆందోళన చెందారు. అక్కడక్కడా ఆయిల్ ఇంజిన్లు ద్వారా తడులు పెట్టారు. ఈ క్రమంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో మంగళవారం మధ్యాహ్నం నుంచి కంచికచర్ల, చందర్లపాడు, వీరులపాడు, నందిగామ ప్రాంతంలో మోస్తరు నుండి కొద్దిపాటి భారీ వర్షం కురిసింది.

నూతన పింఛన్లు అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా మంజురైనా కొత్త పింఛన్లను ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు కలిసి లబ్ధిదారులకు అంద జేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న టీచర్ కెవి.రమణ కుమారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కుప్పిరెడ్డి వెంకట్ రెడ్డి, రామినేని వీరస్వామి నాయుడు, ఓబుళాపురం సర్పంచ్ నూనె అప్పిరెడ్డి, మాజీ ఎంపిపి మైలమాల కాంతారావు, ఎంపిటిసి సభ్యులు శెట్టిపల్లి మాధవి లతా ఎంపిడిఒ విస్టు ప్రసాద్ పాల్గొన్నారు.

ఒటిఎస్ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓటిఎస్) పథకం ద్వారా గతంలో పట్టాలివ్వగా, మిగిలి ఉన్న 15 మంది లబ్దిదారులకు ఓటిఎస్ పథకం ద్వారా మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చేతుల మీదుగా మంగళవారం పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఓటిఎస్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పేదవారు వారి ఇంటి శాశ్వత హక్కు పొందుతున్నారని, తద్వారా బ్యాంక్ రుణాలు, ఇతరత్రా సదుపాయాలతో ప్రతి పేదవాడు స్వంత ఇంటి కల నెరవేరిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, షేక్ హాఫీజున్నీసా, కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, కో-ఆప్షన్ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ల జాబితా : కలెక్టర్

ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పకడ్బందీగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు వెల్లడించారు.వ ంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మచిలీపట్నం నియోజకవర్గంలో తొలగించిన 18,235 ఓట్లకు సంబంధించిన 3 రకాల రికార్డులను, ఓటర్ నోటీసులు, పంచనామా పత్రాల్లో అధికారుల సంతకాలు క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో 1400 ఓటర్లకు మించకుండా ఉండేలా చూడాలని సూచించారు. ప్రతి ఓటర్కు ఇంటి నెంబర్ ఉండాలని, ఏ ఇంటి నంబరు ఏ పోలింగ్ కేంద్రంలో వస్తుందో పక్కాగా సమాచారం వుండాలని సూచించారు. నియోజకవర్గంలోని 201 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి వాటి స్థితిగతులను పరిశీలించాలని సరిగా లేనిచో పోలింగ్ కేంద్రం మార్పు చేయుటకు ప్రతిపాదనలు పంపాలన్నారు.మచిలీపట్నం నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలు, శాశ్వత సరిహద్దులు వివరించే రేఖా చిత్రాన్ని కంప్యూటర్లో జిల్లా కలెక్టర్ పరిశీలించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల అనుసరించి ఓటర్ల జాబితాలో మూడు రకాలు అనగా మతి చెందిన, శాశ్వతంగా వలస పోయిన, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఉన్న ఓట్లకు సంబంధించి తొలగించిన ఓటర్ల రికార్డులను పరిశీలించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ హఠాత్తుగా ఎవరి ఓటును తొలగించడం గాని, చేర్చడం గానీ జరగదన్నారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రక్రియను తప్పనిసరిగా పాటించడం జరుగుతుందన్నారు. తొలగించిన ఓటర్లకు సజావుగా నోటీసులు పంపించే ప్రక్రియ సాగుతోందని ముఖ్యంగా మృతి చెందిన ఓటర్లకు సంబంధించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పొందడం లేదా పంచనామా నిర్వహించి ఓట్లను తొలగించడం జరుగుతుందన్నారు.బూతు స్థాయి అధికారుల నుండి ఏఈఆర్వోలు, ఈఆర్ఓలు, ప్రత్యేక అధికారులు,జిల్లా ఎన్నికల అధికారి అయిన తాను మూడు అంచెల్లో పూర్తిగా పరిశీలన చేస్తున్నామన్నారు.మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో తొలగించిన ఓట్లలో ఓటర్ల నమోదు అధికారి (ఈఆర్వో)1000 ఓట్లను, యాదచ్ఛికంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రత్యేక అధికారులు 500 ఓట్లను, జిల్లా ఎన్నికల అధికారిగా తాను 100 తొలగించిన ఓట్లను పరిశీలించి సరైన పత్రాలతో దస్త్రాలు ఉన్నాయా లేదా గమనించడం జరుగుతుందన్నారు. ఇదేవిధంగా అన్ని నియోజకవర్గాల్లోనూ పరిశీలన కార్యక్రమం సజావుగా జరుగుతోందన్నారు.ఈ పర్యటనలో మచిలీపట్నం ఆర్డిఓ ఐ కిషోర్, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, తహసిల్దార్ శ్రీ విద్య తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎంపిని కలిసిన అహ్మద్ బేగ్

ప్రజాశక్తి-ఉయ్యూరు : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ గ్రూప్) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ను జమీల్ అహ్మద్ బేగ్ కలిసి పుష్పగుచ్చం అందించారు. మంగళవారం న్యూఢిల్లీలోని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఆఫీసులో రాజ్యసభ సభ్యులు, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (అజిత్ పవార్ గ్రూప్) నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ను నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమీల్ అహ్మద్ బేగ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిమినెంట్ సెక్రటరీ కొహ్లీ, ఆలిండియా జనరల్సెక్రటరీ కె.కె.శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: డోకిపర్రు మహాక్షేత్రంలో బుధవారం నుంచి మూడు రోజుల పాటు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఎంఇఐఎల్ ఫౌండేషన్, ఎస్ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి తెలిపారు. ప్రతి రోజు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నిపుణులైన వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించనున్నారు. జ్వరం, బిపీ, మధుమేహం, హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలకు రాపిడ్ పరీక్షలు, చర్మ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించటంతో పాటు అవసరమైన వారికి మందులు అందజేయనున్నారు.

ఆకట్టుకున్న విన్యాసాలు

ప్రజాశక్తి-గన్నవరం

స్థానిక విఎస్ సెయింట్ జాన్స్ మాధ్యమికోన్నత పాఠశాల ప్రిన్సిపాల్ రెవ .బ్రదర్ సంతోష్కుమార్ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు ప్రధాత ఉపాధ్యాయుడేనని అన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి 3ఎ బెటాలియన్ కమాడింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ డా.సంజాయ్ జాదవ్ నేతృత్వంలో విద్యార్థులు గుర్రాలతో చేసిన వివిధ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం కృష్ణాష్టమిని పురస్కరించుకుని పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవ. బ్రదర్. జిమ్మీ కురియోకోస్, రెవ. బ్రదర్. భల్లాజోసఫ్, రెవ. బ్రదర్ జయబాలన్ పాల్గొన్నారు.

గుర్రపు స్వారీ చేస్తున్న విద్యార్థులు

జయశంకర్కు ఘనసత్కారం

ప్రజాశక్తి-గంపలగూడెం : ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెదకొమెరలోని ఎపి మోడల్స్కూల్, జూనియర్ కళాశాలకు చెందిన గణిత అధ్యాపకుడు దేసు జయశంకర్కు లెక్కలు విభాగంలో అత్యద్భుత ప్రతిభ చూపినందుకు జిల్లాస్థాయిలో అవార్డు వరించింది. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరిరావు, ఎన్టీఆం ¯జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి.రేణుక తదితరుల చేతుల మీదుగా జయశంకర్ అందుకున్నారు.

మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

వృద్ధాశ్రమాల్లో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి: స్థానిక వృద్ధాశ్రమాల్లో కూచిపూడి ఎస్ఐ దావాల సందీప్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఎస్ఐ సందీప్ తండ్రి దివంగత దావాల దుర్గామోహనరావు జయంతి సందర్భంగా మంగళవారం చల్లపల్లిలోని పార్వతమ్మ తోట ఆదరణ వద్ధాశ్రమం, నిమ్మలతోటలోని సీయోను వద్ధాశ్రమంల్లో వద్దులకు రూ.14 వేలు వ్యయంతో అన్నదానం చేశారు. ఎస్ఐ సందీప్ దంపతులు వృద్ధులకు అన్నదానం చేసి, పండ్లు అందజేశారు.

ఎస్సిల సమస్యలపై కలెక్టర్కు వినతి

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): ఎపి ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ ఉద్యోగ ప్రతినిధులు, గుడివాడ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును కలెక్టర్ బంగ్లాలోని వారి ఛాంబర్లో కలిసి ఎస్సిల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దాల కృష్ణకుమార్ తెలిపారు. సమస్యల పరిష్కారానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ను కలిసిన వారిలో అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మద్దాల కృష్ణకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి యేలేటి హనుమంతరావు, గుడివాడ నియోజకవర్గం కమిటీ అధ్యక్షులు రేమల్లే సునీల్ కుమార్, ట్రెజరర్ కంచర్ల మహేష్, నందివాడ మండల మండల విద్య శాఖాధికారి డేవిడ్ రాజు తదితరులు ఉన్నారు.

సమస్యలను వివరిస్తున్న ఎస్సి ఉద్యోగులు

అష్రఫ్ కమిటీకే ఈద్గాపై పూర్తి అధికారాలు

యనమలకుదురు: తాడిగడప వైస్సార్ మున్సిపాలిటీలోని యనమలకుదురు ప్రాంతంలోని ఈద్గాపై వక్ఫ్ బోర్డ్కు ఎటువంటి అధికారాలూ లేవంటూ వక్ఫ్ బోర్డు ఇచ్చిన అధికార ఉత్తర్వులును ధర్మాసనం కొట్టివేసింది. షేక్ అష్రఫ్ అహ్మద్ కమిటీకే పూర్తి అధికారాలు ఇవ్వడం పట్ల ముస్లింలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈద్గా వద్ద వక్ఫ్ బోర్డ్ ప్రకటన చేసిన సూచికలను తొలగించినట్లు తెలిపారు. ఆయా షాపులకు వేసిన గుర్తులను వక్ఫ్ బోర్డ్ అధికారులే స్వయంగా తొలగించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు షేక్ అష్రఫ్ అహమద్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

రేపు డోకిపర్రులో వేడుకలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: కృష్ణాష్టమిని పురస్కరించుకుని డోకిపర్రు మహాక్షేత్రంలో గురువారం శ్రీకష్ణాష్టమిని పురస్కరించుకుని గోకులాష్టమి వేడుకలు, ఉట్లోత్సవం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది గంటల వరకు విశేష సంగీత, నత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. పిప్పళ్ల ప్రసాదరావు బృందం ఆధ్యాత్మిక సంగీత విభావరి ఉంటుంది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం డోకిపర్రు మహాక్షేత్రంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నారు. అంతకు ముందు ఉదయాన్నే లక్ష్మీయాగం, 108 కళాశాలతో విశేష అభిషేకం నిర్వహిస్తారు. వ్రతంలో పాల్గొనే వారికి సుమంగళి ద్రవ్యాలను దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్తలు పివీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు అందజేయనున్నారు.

సైన్స్ ల్యాబ్కు రూ.10 వేలు

ప్రజాశక్తి-గన్నవరం: ప్రభుత్వ పాఠశాలలు ఉంటేనే పేదలకు విద్యా అందుబాటులో ఉంటుందని ఆర్థిక విశ్లేషకులు గన్నె వెంకట్రావు అన్నారు. ఆత్కూరు హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ అభివృద్ధికి రోటరీ క్లబ్ గన్నవరం కమిటీ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ.. గురుపూజోత్సవ ప్రాధాన్యతను వివరించడంతో పాటు పాఠశాలలను అభివద్ధి చేయడంలో దాతల సహకారం అవసరమని పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు జాస్తి విజయ భూషణ్ కుమార్, కార్యదర్శి సీతారామారావు, సభ్యులు టి ఎస్ ఆర్ కే ప్రసాద్, గొట్టం రవి, పాఠశాల ఉపాధ్యాయులు, హెచ్ఎం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గన్నె వెంకటరావు

సర్కిల్ కార్యాలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలో నూతనంగా నిర్మించనున్న హనుమాన్ జంక్షన్ పోలీస్ సర్కిల్ కార్యాలయ భవన నిర్మాణానికి పలువురు దాతలు స్వచ్ఛందంగా విరాళాలను అందించడం శుభ పరిణామం అని మ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ అన్నారు. మండలంలోని వీరవల్లి గ్రామానికి చెందిన ఆంధ్ర మెడి ఫార్మా ఇండియా లిమిటెడ్ ఎం.డి చిలకపాటి రాజు సంస్థ 2.5 లక్షల విరాళాన్ని అందజేశారు. మంగళవారం ఈ విరాళాన్ని శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ చేతుల మీదగా భవన నిర్మాణ కమిటీ సభ్యులు నక్క గాంధీ, హనుమాన్ జంక్షన్ సిఐ అల్లు నవీన్ నరసింహమూర్తిలకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూరెండున్నర లక్షల విరాళం అందజేసిన ఆంధ్ర మెడి ఫార్మా ఎండి చిలకపాటి రాజీవ్ ను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి యరగొర్ల నగేష్ , జెడ్ పి టి సి, కొమరవల్లి గంగా భవానీ, మండల పార్టీ కన్వీనర్ అవిర్నేని శేషగిరిరావు,కొమరవల్లి కిరణ్ మూర్తి,నన్నపనేని చలపతి, హనుమాన్ జంక్షన్ ఎస్.ఐ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్కు ఎంపి పరామర్శ

ప్రజాశక్తి-పెడన: పెడన పట్టణ వైసీపీ సీనియర్ కౌన్సిలర్, మున్సిపల్ చైర్పర్సన్ భర్త కటకం ప్రసాద్ను బందరు యంపి బాలశౌరి మంగళవరం పరామర్శించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న ప్రసాద్ త్వరగా కోలుకోవాలని ఎంపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రహమతున్నీసా, హుమాయూన్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ తలుపుల కృష్ణ, శివ, మాదివాడ రాము, బుర్రా మహేష్, కోడూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యానాదులకు వలలు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

మచిలీపట్నం మండలంలోని క్యాంబెల్ పేటలో నివాసముంటున్న యానాదులు ఇటీవల సంభవించిన వరదలలో తమ జీవనోపాధి అయిన వలలను కోల్పోవడం జరిగినది.వారి పరిస్థితిని తెలుసుకొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాస్టర్ ఐపీసీ కరుణ్ కుమార్ ఆ గ్రామానికి వెళ్లి వారికి నిత్యవసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు తమ జీవనభృతి అయిన వలలు కోల్పోయామని ఆ వలలను తమకు ఇవ్వగలిగితే తాము తమ కుటుంబాలను పోషించుకుంటూ బతకగలమని కోరారు. దీంతో 32 కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల విలువ చేసే చేపలు పట్టే వలలను, పీతలను పట్టే ఇనుప రింగులను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, బడుగు శ్రీను, దుర్గారావు, పండే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వలలు పంపిణీ చేస్తున్న కరుణ్కుమార్

పలుచోట్ల గురుపూజోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయులు భవిషత్తు మార్గదర్శకులు అని లిటిల్ బ్రైన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ సుధా ప్రవీణ ముక్తేవీ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ నగర్ లోని లిటిల్ బ్రైన్స్ పాటశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను స్కూల్ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నతమైన ఉపాధ్యాయ వత్తికి వన్నె తెచ్చి, గురువు జాతి గౌరవాన్ని లోకానికి చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాటశాల డైరెక్టర్ ,ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫణి ప్రసాద్ ముక్తీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని ధరణికోట భవనంలో మంగళవారం రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిం చారు. జివిజెజడ్‌పిహెచ్ స్కూల్‌లో విద్యార్థులు "సెల్ఫ్ గవర్నమెంట్" నిర్వహించారు. విజ్ఞాన్ విద్యాసంస్థలలో నిర్వహించారు. ధర్మవరప్పాడు తండా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినులు చీరెలు ధరిం చగా, విద్యార్థులు పంచెలు ధరించి ఉపాధ్యాయు లుగా వ్యవహరించి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

మైలవరం: మైలవరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి ఉపాధ్యాయులను సన్మానించారు.

విజయవాడ అర్బన్ : ఎనికేపాడు శ్రీ విజ్ఞాన విహార పాఠశాలలో నిర్వహించారు.

విజయవాడ : గవర్నర్‌పేట, బందర్ రోడ్, విజయవాడలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో డా.సర్వేపల్లి రాధా కష్ణన్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది వై.ధనలక్ష్మి, కె.రాంబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు గ్రంథాలయ చైర్ పర్సన్‌ను, గ్రంథాలయ అధికారిని, సిబ్బందిని సన్మానించారు. చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణపురంలో విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వక్తత్వ పోటీ నిర్వహించి విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. గ్రంథాలయ పాఠకులచే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పూల మొక్కలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : వించిపేట, నైజాంగేటు సెంటర్‌లో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్‌లో టీచర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. విద్యాధరపురం అరవింద వీధిలో గల బెజవాడ రాజారావు హైస్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల కరెస్పాండెంట్ బెజవాడ రాజారావు, పాఠశాల ప్రిన్సిపాల్ కె. లక్ష్మీప్రసన్న, సెక్రటరీ శ్యామ్‌ప్రకాష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయినిలను సత్కరించారు.

నందిగామ : మార్గదర్శకులుగా అంకితభావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు ఉంటుందని నందిగామ ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్ రావు పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గురుపూజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఏరోబిక్స్ ట్రైనర్ నూరుద్దీన్ ను శాసనసభ్యులు శాలువాతో సత్కరించి, అభినందించారు.

ఇబ్రహీంపట్నం : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాచవరం నందు ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్థానిక ఆర్కే కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు టీచర్స్ డే ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకష్ణయ్య, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో కరెస్పాండెంట్ టీ ప్రవీణ మాట్లాడారు.కొండపల్లి లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల యందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారి శ్రావ్య తన కూచిపూడి నిశ్చయంతో ఆహుతులను అలరింపజేసింది. అనంతరం వ్యాసరచన పోటీలు గెలుపొందిన విద్యార్థులు బహుమతులు అందించారు.

కంచికచర్ల : కంచికచర్లలో పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. కంచికచర్ల ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, విద్యాభ్యాసం నేర్పించిన గురువు షేక్ దస్తగిరి ఇంటికి వెళ్ళి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దీక్ష కళాశాల కంటే కరస్పాండెంట్ షేక రజీమ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలో పరిటాల పరిధిలో గల అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు కళాశాల కరస్పాండెంట్ కె రామ్మోహన్ రావు ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం శశిధర్ అద్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

విజయవాడ లిటిల్ బ్రెయిన్స్ స్కూల్లో వేడుకలు

బెజవాడ రాజారావు హైస్కూల్లో వేడుకలు

టీచర్స్‌ను సత్కరిస్తున్న శ్రీ విద్యాంజలి ప్రిన్సిపాల్

ఆర్థిక సాయం

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విజయవాడ పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ సభ్యులు రాజాని రాజేష్ కుటుంబానికి ఆటోస్టాండ్ కమిటీ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఎఐఆర్‌టి డబ్ల్యూఎఫ్, రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ రాజాని రాజేష్ పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్‌లో ఆటో నడుపుతూ యూనియన్ కమిటీ సభ్యుడిగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చురుకుగా పాల్గొనేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్క్స యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, పార్సిల్ ఆఫీస్ ఆటో స్టాండ్ అధ్యక్ష కార్యదర్శులు పి.తిరుపతయ్య, బి.లక్ష్మణ్, కోశాధికారి బి.వెంకటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు జె.సూర్యనారాయణ, నాయకులు ఎం.కొండ, ప్రసన్నకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి - సింగ్‌నగర్ : ఈ నెల 8,9,10 తేదీల్లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర స్థాయి విద్యా ,వైజ్ఞానిక తరగతులు తిరుపతి నగరంలో జరుగు తున్నట్లు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఐ.రాజేష్ తెలిపారు. అందుకు సంబంధించిన గోడ పత్రికలను మంగళవారం అజిత్ సింగ్‌నగర్‌లోని శ్రీ విద్యా జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్య విద్యలో అనేక అవినీతి,అక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయన్నారు. నకిలీ పత్రాలతో సీట్లు పెంచుకుని తీవ్ర స్థాయిలో మోసం జరుగుతున్నా ఆరోగ్య విశ్వ విద్యాలయం అధికారులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. 8న పిడిఎస్‌యు వ్యవస్థాపకులు జార్జిరెడ్డి స్వగ్రామ చల్లావారి పల్లె నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి జార్జి రెడ్డి సినిమా హీరో సందీప్, దర్శకులు జీవన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. బైక్‌ర్యాలీని జార్జి మిత్రులు బూర్గుల ప్రదీప్ జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు. విద్యార్థులు దీనిలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇబ్రహీంపట్నంలో 'పోషణ్ మా'

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : మైలవరం ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఒ ఆదేశాల మేరకు పోషణ్ మా కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం సెక్టార్ పరిధిలోని వెస్ట్ ఇబ్రహీంపట్నం ఏరియాలోని అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్వైజర్ రమాదేవి నిర్వహించారు. పోషణ్ మార్చోత్సవాల సందర్భంగా సూచించిన కీలక అంశాలలో పోషన్ బి పడాయిబి అనే నినాదంతో పోషణ మరియు విద్యా ఒక్కటి అని కమ్యూనిటీ భాగస్వామ్యులను ఈసీసీ డే నిర్వహించడానికి అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించి పోషణ మరియు విద్య ప్రాముఖ్యతను గురించి అందరికీ అవగాహన కలిగించి పిల్లల సమగ్ర అభివద్ధికి పిల్లల యొక్క అభివద్ధి అంశాలు అనుసంధానం చేస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కె.పద్మావతి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు సలీమా కష్ణకుమారి బుల్లెమ్మ రాణి అంగన్వాడీ హెల్పర్లు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు అన్యాయం

ప్రజాశక్తి- నందిగామ : రాష్ట్రంలోని ప్రభుత్వం మెడికల్ కాలేజీల్లోని ఎంబిబిఎస్ సీట్లు జగన్ రెడ్డి అమ్మకానికి పెట్టడం, విద్యా పథకాల్లో బిసి, ఎసి, ఎస్‌టి, మైనార్టీలకు అన్యాయం జరుగుతుందనీ నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామి ఆరోపించారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ సమాజానికి దశ దిశ నేర్పేది విద్య మాత్రమేననేది జగమెరిగిన సత్యం అనీ అయన పేర్కొన్నారు.

యువతి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి కంచికచర్ల : వాలంటీర్ నిర్వాకానికి యువతి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని పేరకలపాడు వాలంటీర్‌గా చేస్తున్న పిల్లి సురేష్ అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమించి పెళ్లిచేసుకుంటానని నమ్మించాడు. ఇటీవల పెళ్ళి చేసుకోవాలని యువతి నిలదీయగా సురేష్ నిరాకరించడంతో యువతి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. యువతిని చికిత్సనిమిత్తం నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

షేక్ రాజా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపరచాలి

రోగులను పరామర్శిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు డిమాండ్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు డిమాండ్ చేశారు. నగరంలో వైరల్ జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ పెరుగుతున్న నేపథ్యంలో మంగళవారం షేక్ రాజా ఆసుపత్రిని స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న మహిళలను పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బోయి సత్యబాబు మాట్లాడుతూ ప్రజలకు అనుగుణంగా వైద్య సేవలను మెరుగుపర్చాలన్నారు. పిహెచ్‌సిలో ఖాళీగా ఉన్న బెడ్లను వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. ఎక్సరే విభాగాన్ని అందుబాటులో తీసుకురావాలని కోరారు. వంద పడకల మినీ జనరల్ హాస్పిటల్‌గా అభివద్ధి చేయాలని కోరారు. హాస్పిటల్ ప్రాంగణంలో లీకేజ్ అవుతున్న పైప్ లైన్ మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. మందుల కేంద్రం వద్ద రోగులకు ఎండ నుండి రక్షణ కల్పించే షెడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కే. సూరిబాబు, ఐద్వా నగర జాయింట్ సెక్రెటరీ వి స్వప్న. ఏ శ్రీను. ఎస్ శివ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఉత్తమ బ్యాంక్‌గా కెడిసిసిబి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌గా కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఎంపికయ్యిందని బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాంబాబు తెలిపారు.. రాష్ట్ర సహకార బ్యాంకుల జాతీయ సమాఖ్య వారిచే 2020-21 వ ఆర్థిక సంవత్సరానికి కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఉత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌గా ఎంపికయినట్లు తెలిపారు. గత సంవత్సరం జాతీయ స్థాయిలో దశాబ్దపు ఉత్తమ సహకార కేంద్ర బ్యాంక్‌గా అమిత్ షా చేతుల మీదుగా, ఈ సంవత్సరం మరలా తిరిగి జాతీయ స్థాయిలో ఉత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌గా అవార్డ్ పొందటం జరిగింది అన్నారు. అంతే కాక రాష్ట్ర స్థాయిలో కూడా రెండు సంవత్సరాలు వరుసగా ఉత్తమ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డ్ పొందినట్లు తెలిపారు. జరిగిన ఆర్థిక సంవత్సరంలో నలభై మూడు కోట్ల రూపాయలు లాభాన్ని ఆర్జించి రూ.10,152 కోట్ల టర్నోవర్‌తో దేశంలోని అతి పెద్ద బ్యాంకుల్లో ఒకటిగా పేరుగాంచిం దన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు సిబ్బంది బ్యాంకు చైర్ పర్సన్ తాతినేని పద్మావతి విజయవాడలోని బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో అభినందించి సత్కరించారు. ఇంత అభివద్ధి సాధించడానికి, ఇన్ని అవార్డులు అందుకోవటానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ నన్నపనేని రంగబాబు, ఎజిఎం వాసవి కుమారి, చీఫ్ మేనేజర్ రాంబాబు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

తాతినేని పద్మావతిని సత్కరిస్తున్న బ్యాంకు సిబ్బంది

జిల్లా ఆహార భద్రత విజిలెన్స్ కమిటీ సభ్యులుగా కర్లపాటి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: జిల్లా ఫుడ్ సెక్యూరిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస్ రావును నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు ఆదేశాలు జారీ చేశారు. (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలులో పారద ర్శకత జవాబుదారీతనానికి ఈ కమిటీ దోహద పడుతుందని కర్లపాటి తెలిపారు. ఆహార భద్ర త పథకాలు, ప్రజా పంపిణీ వ్యవస్థ తదితర అం శాలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుందని అన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన

ప్రజాశక్తి- గంపలగూడెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గంపలగూడెం మండలం సిపిఎం బుధవారం ఆందోళన చేపట్టింది. రాష్ట్రంలో నిత్యవసర ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు నాయకులు పేర్కొన్నారు. అధిక విద్యుత్ ధరలు, గ్యాస్ తదితర అంశాలపై నాయకులు మాట్లాడారు. అనంతరం వినతి పత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి, నాయకులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి, జానపాటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

అధికారికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు


అవనిగడ్డలో...

గురువులకు సత్కారం

కృష్ణాజిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): బావిభారత పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు గొప్ప మార్గదర్శకులుగా అందించేది ఉపాధ్యాయులేనని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు కొనియాడారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి గురుపూజోత్సవం స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో జరిగింది. తొలుత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లి జీవితాన్ని ఇస్తుందని, ఉపాధ్యాయులు ఆ జీవితాన్ని సజావుగా గడపడానికి అవసరమైన జ్ఞానాన్ని అందిస్తారన్నారు. నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ అజ్ఞానం అనే చీకట్లను పారద్రోలి విజ్ఞానం అనే వెలుగులను మన జీవితంలో ప్రకాశింపజేసే గురువుకు ఈ విశ్వమంతా గౌరవ మర్యాదలు ఉన్నాయన్నారు. తొలుత విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి నాగ కుసుమరాణి, యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి, కార్పొరేటర్ పర్ణం సతీష్ కుమార్, జిల్లా విద్యాశాఖధికారిణి తాహెరా సుల్తానా, సమగ్ర శిక్ష అభియాన్ ఇంఛార్జి ఏపీసి ధూర్జటి, సమాచార పౌర సంబంధాల శాఖ డిఐపిఆర్ఓ ఎం వెంకటేశ్వర ప్రసాద్, మచిలీపట్నం డివైఇఓ సుబ్బారావు, గుడివాడ డివైఈవో పద్మ రాణి, మచిలీపట్నం మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. పది ప్రధానోపాధ్యాయులు, 22 మంది స్కూల్ అసిస్టెంట్లు, 18 మంది ఎస్‌జీటీలతో కలిపి మొత్తం 50 మందిని సన్మానించారు.

ప్రజాశక్తి-గన్నవరం: నవభారత్ హైస్కూల్లో ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ షేక్ ఇమామ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో షేక్ జాకీర, సుల్తానా షేక్ హసీనా, అశోక్ రాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: లైన్స్ క్లబ్ ఆఫ్ గుడ్లవల్లేరు ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ మాజీ జిల్లా గవర్నర్ వైపిసి ప్రసాద్, లైన్స్ క్లబ్ కోఆర్డినేటర్ సూరపనేని పరంధామయ్య, జంగం మోహన్‌రావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావుపాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దారపు శ్రీనివాస్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు:** ఉయ్యూరు ఎజిఅండ్ఎస్‌జి సిద్ధార్థ కళాశాలలో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు యం.డి. ఇస్మాయిల్, లయన్స్ జిల్లా క్యాబినెట్ ట్రెజరర్ నూకల వెంకట సాంబశివరావు, కె.ఎల్.మోహన్, కె.సత్యనారాయణ, డైరెక్టర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు. శ్రీకృష్ణ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో పినమాల నాగకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ పాల్గొన్నారు. వారిచర్ల గోపాలరావు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టేషనరి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ సీహెచ్ బాపిరాజు, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఏజిఅండ్ఎస్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు సూర్యకుమారి, వెంకటేశ్వరరావు, సుధారాణి, అన్నేరాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పమిడిముక్కల: పమిడిముక్కల జడ్పీటిసి ఏనుగ వెంకటరమణ కుమారి మంగళవారం మండలంలోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాడంకి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమంచిలి శివనాగప్రసాద్, ఏనుగు మస్తాన్రావు, కంభం రాంబాబు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అవనిగడ్డ: టిడిపి కార్యాలయం వద్ద మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసిలు కొల్లూరి వెంకటేశ్వరరావు, బండే శ్రీనివాసరావు పాల్గొన్నారు. వైసీపీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీ దేవి, జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి, ఐక్యూ ఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ పిబి సంధ్యశ్రీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్:** ఆదిత్య భద్ర దివ్యాంగుల పాఠశాలలో కలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని మూల రాధాదేవి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ, కరస్పాండెంట్ అన్నపూర్ణ, ఆనంద్ కుమార్, శ్రీనివాసరావు, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు. బాపులపాడు మండలంలోని రేమల్లో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయురాలు కంచర్ల శివపార్వతి, అంపాపురం ప్రాంక్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయుడు కె.ఇసాక జీవ్, రేమల్లె శ్రీవిజ్ఞాన్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు సంగోజు వరలక్ష్మిలను కలెక్టర్ రాజాబాబు సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా రేమల్లెలో హెచ్‌ఎం ఎన్ లోధార్ పాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వీరవల్లి గ్రామంలోని ఆర్‌పిహెచ్ కాలనీ మండల ప్రాథమిక పాఠశాల్లో ప్రధానోపాధ్యాయరాలు సువర్ణలత పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వేలేరు స్కూల్ అసిస్టెంట్ ఆర్‌వికె ప్రసాద్, రాచప్రోలు గ్లోరీ స్వర్ణలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుడివాడ: గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ జానీ సాహెబ్ మచిలీపట్నంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజాబాబు చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి: సెయింట్ జాన్స్ స్కూల్లో ఉపాధ్యాయులను జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పల హారిక సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జోన్స్ డైరెక్టర్ సాబుజాన్, ఝాన్సీ పాల్గొన్నారు. కొమ్మారెడ్డి హైస్కూల్లో డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు. డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య ఎస్ జగన్మోహన్రావు, కంప్యూటర్ శాఖ అధిపతి డాక్టర్ సత్య రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండలంలోని సెక్రెట్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రోసెట్ లుక్, కరస్పాండెంట్ సిస్టర్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ విక్టోరియా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్:** రాష్ట్ర ప్రైవేటు లెక్చరర్స్, టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాలలు, హైస్కూలలో పనిచేస్తున్న 60 మంది అధ్యాపకులు, ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, స్టార్ కాలేజీ కరస్పాండెంట్ శ్రీరామ్, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ బాషా, మీడియా ఇన్చార్జ్ కాగిత శంకర సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** పెద ఆవుటపల్లిలోని శ్రీసాయి శ్రీనివాస హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వీరవల్లిలోని గీతాంజలి హైస్కూల్లో శ్రీసాయి శ్రీనిఆస హైస్కూల్ వ్యవస్థాపకులు కెజిఎస్ సాయిబాబాను సన్మానించారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాణావల్ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో సన్మాన గ్రహీతలు

ప్రధానోపాధ్యాయుల్లో ఆర్.వెంకటరమణ (మచిలీపట్నం), మీర్జా అలీ రజా (మచిలీపట్నం), టీవీ రఘుకాంత్ (మచిలీపట్నం), వి.ప్రభాకర్ (పెడన), ఎన్.వి. శ్రీధర్ (గూడూరు), పి. లీలాశంకర్ (నందివాడ), పి.లక్ష్మి (గుడివాడ), వైఎస్ఎన్ ప్రసాద్ (పమిడిముక్కల), ఎస్కే జాన్‌సాహెబ్ (గుడివాడ), జె.మోహినీకుమారి (గుడ్లవల్లేరు) ఉన్నారు. స్కూల్ అసిస్టెంట్లలో టి.ఉదయకుమార్ (గూడూరు), వై.చంద్రశేఖరరావు (గూడూరు), వి.అరుణజ్యోతి (గూడూరు), ఎ.సాంబశివయ్య (కోడూరు), ఎ.పోతురాజు (మొవ్వ), కె. ఉదయకుమార్ (నాగాయలంక), కె.లక్ష్మీదేవి (పెడన), అబ్దుల్ అమీన్ (పెడన), జి. నరసింహారావు (పెడన), కె.స్వరాజ్యలక్ష్మి (మచిలీపట్నం), పి. రఘు (మచిలీపట్నం), కె.రాణి (మొవ్వ), ఎంజీ మహది (గూడూరు), పి నారాయణరావు (మచిలీపట్నం), ఎం.ప్రమీలారాణి (గుడివాడ), జి.శ్రీనివాస్ (పమిడిముక్కల), బి.సురేష్‌కుమార్ (పమిడిముక్కల), కె. పిచ్చేశ్వరరావు (పెనమలూరు), ఎండీ.ఆర్. సెబాస్టియన్ (గుడ్లవల్లేరు), కె శివనాగేశ్వరి (గుడివాడ), బి.నిఖిల్‌వర్మ (పామర్రు), జె.నాగమణి (కంకిపాడు) ఉన్నారు. **సెకండరీ గ్రేడ్ టీచర్లలో** సీహెచ్ నాగరాజ కుమారి (కోడూరు), వి.అనూష (కోడూరు), కె.లావణ్య (నాగాయలంక), అబ్దుల్ రజాక్ అస్లాం (పెడన), ఐ.సాయిజ్యోతి (ఘంటసాల), ఎం.సునీత (ఘంటసాల), వై.కష్ణకాంత్ (మోపిదేవి), ఎం.కరామత్‌అలీ (గూడూరు), బి.దేవదాస్ (మోపిదేవి), కె.శివపార్వతి (బాపులపాడు), సీహెచ్ కనకదుర్గ (గుడ్లవల్లేరు), బి.హిమకుమారి (తోట్లవల్లూరు), ఎన్.దిలీప్‌కుమార్ (నందివాడ), ఎస్‌బీ దుర్గామల్లేశ్వరి (తోట్లవల్లూరు), ఎ.కోటేశ్వరరావు (తోట్లవల్లూరు), టి.సుధాకరరావు (ఉంగుటూరు), కె.షర్మిల (పెదపారుపూడి), ఎం.జైగం అబ్బాస్ (పామర్రు) ఉన్నారు.

పెద ఆవుటపల్లిలో...

బంటుమిల్లిలో...


గుడివాడ ఉపాధ్యాయునికి సన్మానం

గుడ్లవల్లేరులో...

గన్నవరంలో...

హనుమాన్‌జంక్షన్‌లో...

ఉయ్యూరులో...

పమిడిముక్కలలో...

జాబ్‌మేళాలో 37 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్, జిల్లా ఉపాధి శాఖ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ జిల్లా ఉపాధి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 37 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ఉపాధి అధికారి డి విక్టర్‌బాబు, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు కంపెనీలు పాల్గొన్న ఈ జాబ్‌మేళాలో రెండు జిల్లాల నుంచి 153 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని తెలిపారు. ప్రాంతీయ ఉపాధి అధికారి ఎస్ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఈ జాబ్‌మేళాలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ అధికారులు వై సత్యబ్రహ్మం, టి జవహర్ బాబు, సిబ్బంది టి విద్యాసాగర్, కె కృష్ణకిషోర్, ఎస్ జయరాజ్ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

దుట్టా ఎటువైపు?

గన్నవరంలో ఇంకా స్పష్టత రాక అయోమయంలో వైసిపి, టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - హనుమాన్ జంక్షన్ : గన్నవరం రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సభ, గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా యార్లగడ్డ నియామకంతో కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. టిడిపి నుంచి వైసిపిలోకి వచ్చిన వల్లభనేని వంశీకి వచ్చే ఎన్నికల్లో గెలుపు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. యార్లగడ్డకు బాధ్యతలు ఇవ్వటం ద్వారా కలిసి వస్తుందని టిడిపి అంచనా వేస్తోంది. దీంతో వైసిపి అధిష్ఠానం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో వైసిపి ముఖ్య నేతగా ఉన్న దుట్టా రామచంద్రరావు ఎవరివైపు ఉంటారనేది ఇంకా ప్రశ్నార్థకంగానే ఉంది.



వైసిపి దిద్దుబాటు చర్యలు

గన్నవరం రాజకీయం రోజురోజుకూ రసవత్తరంగా మారుతుంది. 2024 ఎన్నికల్లో గెలుపు తీరం చేరేందుకు ఎవరికి వారు పక్కా ప్రణాళికలు రచించుకుంటున్నారు.

నిన్నటి వరకు వైసిపి నేతగా ఉన్న యార్లగడ్డ వెంకట్రావు ట టిడిపిలో చేరటంతో వైసిపి వెంటనే అప్రమత్తమై దిద్దుబాటు చర్యలకు దిగింది. గన్నవరంలో పార్టీ సీనియర్ నాయకుడిగా ఉన్న మరోనేత దుట్టా రామచంద్రరావుతో బందరు ఎంపి బాలశౌరి మంతనాలు జరిపారు. ఆయన పార్టీలోనే కొనసాగాలని అధిష్ఠానం నిర్ణయాన్ని తెలియజేశారు. గన్నవరంలో వైసిపి నుంచి వంశీ పోటీ చేయటం ఖాయమైందని, దీంతో సహకారం అందించాలని కోరారు. ఇదే సమయంలో దుట్టాకు పార్టీలో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో వైసిపికి మద్దతు ఇస్తే ఎంఎల్‌సి లేదా రాజ్యసభతో పాటు దుట్టా కుమార్తెకు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం.

దుట్టాకు అన్యాయం జరిగిందంటున్న యార్లగడ్డ

వంశీ ఇప్పటి నుంచే పూర్తిగా రానున్న ఎన్నికల కోసం రంగంలోకి దిగారు. వంశీకి ఉన్న అనుచర వర్గం, మద్దతుతోపాటు సంక్షేమ పథకాల ఓట్ బ్యాంక్ కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. టిడిపి నుంచి గతంలో ఎంఎల్‌ఎగా ఉన్న దాసరి బాలవర్ధనరావు కొద్ది రోజుల క్రితం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. అయితే వెంకట్రావుకు టిడిపి టికెట్ ఇస్తే దాసరి సోదరులు సహకరిస్తారా లేదా అనేది సందేహమే. మరోవైపు వంశీ రాకతో అలకబూనిన వైసిపి శ్రేణులు యార్లగడ్డ వైపు మొగ్గు చూపుతోంది. అధికార పార్టీ కేడర్‌పైనే వంశీ కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేశారని, అందుకే తామంతా పార్టీ వీడాల్సి వస్తోందని బహిరంగంగానే విమర్శలు చేశారు. గన్నవరంలో యార్లగడ్డ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో దుట్టాకు గన్నవరంలో జరిగిన అన్యాయం గురించి చెబుతూనే తనకు దుట్టా మద్దతు ఉందని యార్లగడ్డ ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన దుట్టాకు ఎంఎల్‌సి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.

దుట్టాపై వైసిపి ఫోకస్

యార్లగడ్డ వెంకట్రావు వైసిపికి గుడ్ బై చెప్పడంతో దుట్టా రామచంద్రరావుపై వైసిపి అధిష్ఠానం ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే దుట్టాతో ఎంపి బాలశౌరి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. గన్నవరంలో వల్లభనేని వంశీని దుట్టా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో కూడా అదే అంశం ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలిసింది. దుట్టా వైసిపికి వీరవిధేయుడని, గన్నవరంలో ఆయన సహాయ సహకారాలు పార్టీకి ఉంటాయని బాలశౌరి తెలిపారు. వైసిపి ఆవిర్భావం నుంచి దుట్టా పార్టీలోనే ఉన్నారని, గన్నవరంలో తమ పార్టీ బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం జగన్ కోసం, వైసిపి కోసం ఆయన పనిచేస్తారని, ఇందులో ఎలాంటి అనుమానం లేదని స్పష్టం చేశారు.

బాలశౌరితో అదే విషయాలు చెప్పా

వైసిపికి విధేయుడిగా ఉంటానని దుట్టా మాత్రం చెప్పకపోవడం గమనార్హం. నియోజకవర్గంలో పార్టీ విషయాలు మాట్లాడేందుకు మూడు నెలల క్రితమే సీఎం జగన్ తనను పిలిచారని, ఆ సమయంలో తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా జగన్‌కు చెప్పానని దుట్టా పేర్కొన్నారు. ఎంపి బాలశౌరితో భేటీలో కూడా అదే విషయాలు చెప్పానని స్పష్టం చేశారు.

యార్లగడ్డ వైపు వెళతారా? వంశీకి మద్దతు ఇస్తారా ?

ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో గన్నవరంలో టిడిపి నుంచి విజయం సాధించిన వల్లభనేని వంశీ.. ఆ తర్వాత వైసిపికి మద్దతుగా నిలిచారు. వంశీని మొదట్నుంచీ యార్లగడ్డ వెంకట్రావు, దుట్టా రామచంద్రరావు వ్యతిరేకిస్తూ వచ్చారు. వీరిద్దరు కూడా గతంలో వంశీపై వైసిపి అభ్యర్థులుగా పోటీ చేసి ఓడినవారే. ఈ క్రమంలోనే ఇద్దరూ వంశీకి వ్యతిరేకంగా కలిసికట్టుగా పనిచేశారు. అయితే కొంతకాలంగా వైసిపి అధిష్ఠానం తీరుపై అసంతృప్తిగా ఉన్న యార్లగడ్డ వెంకట్రావు.. టిడిపి గూటికి చేరగా, దుట్టా మాత్రం వైసిపిలోనే ఉన్నారు. దుట్టా పార్టీ మారకుండా వైసిపి పెద్దలు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. మరి ఆయన యార్లగడ్డ వైపు వెళతారా? లేదా వైసిపిలో వంశీకి మద్దతు ఇస్తారా అనేది వేచి చూడాల్సిందే.

కార్డు స్వైపింగ్ మిషన్ పోయినది

మైలవరం మండలం పుల్లూరు సాయి బాలాజీ పెట్రోల్ బంకు నిర్వాహకులు ఇచ్చు ప్రకటన. పెట్రోల్ బంకుకు సంబంధించిన కార్డు స్వైపింగ్ మెషీన్ పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందజేసిన వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

ఇట్లు.....
సాయి బాలాజీ పెట్రోల్ బంకు (H.P)
బంకు నిర్వాహకులు
సెల్ : 9494397525

I.A. Notice U/o 6 Rule 17 CPC
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No.208/2023
O.S.No.258/2017

తోకల రాజ్యలక్ష్మి - పిటిషనర్ / వాది
Vs
కంద్రా లక్ష్మీ కాంతమ్మ
మరియు వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
(R1) **కంద్రా లక్ష్మీ కాంతమ్మ**, భర్త లేట్ **నరసయ్య**, డోరు నెం.61-9/4-15, ఫ్లాట్ నెం.40, A B ప్లాజా, ఉమ్మడిశెట్టి కోటేశ్వర రావు వీధి, కరెంట్ ఆఫీసు ఎదురు, కృష్ణ లంక, విజయవాడ-13, కృష్ణా జిల్లా.

పై కనపరచిన పిటీషనరు / వాది నీ మీద పిటిషను ఆర్డర్ 6 రూల్ 17 సి.పి.సి.క్రింద దాఖలు చేసియున్నారు. మీరు స్వయంగా కానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ సదరు పిటిషను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే04-10-2023 దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. లేనియెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించెదరు.

వాయిదా తేది: 04-10-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు లాయరు.

IN THE COURT OF THE IInd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. No. 36/2023

Between
Chinni Nagaraju .... Petitioner
Vs
R1) Akkula Naga Tirumala W/o Basava Shankar, 34 years, D.No. 21-9-56, V.v.Narasaraju Road, Madhura Nagar, Vijayawada-11. ... Respondent No.1

Please take notice that above I.P. is posted to 13-10-2023, for your appearance. you are hereby summoned to appear before the above Hon□ble court on 13-10-2023, by 10-30 AM. in person or through an Advocate to answer the claim filing which the matter will be heard and decided inyour abscence.

(By order of Hon□ble court)

Nunna
5-9-2023

Madhava Kumar Mandavalli,
Venkateswara Rao. Satuluri
Advocates
Nunna- 521212
Cell : 9849304162, 9491733832

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
E.P. NO. 185/2021 IN A.C.P. NO. 174/19

Between
Shriram Chits Pvt.Ltd.,
Vijayawada, 1 town Branch ... DHR
And
Ch.Appa Rao & Others ... JDRs
JDR3 :
G.Sasidhar S/o Kotaiah, Designation : SCR Railway Dept. R/o 140M, Satyanarayana puram, Vijayawada, Krishna Dist.

పై నెంబర్లు ఇ.పి.లో డి.హెచ్.ఆర్ .కంపెనీ వారు జెడిఆర్3పై డిక్రీ బాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/Or 21 & R-48 CPC ప్రకారం దాఖలు చేయగా, అందుపై 3వ జెడిఆర్ U/Or 21 & R-48 CPC ప్రకారం నోటీసు నిమిత్తం ది. 20-9-2023నకు శ్రీ కోర్టువారు వాయిదాగా వేసియున్నారు. కావున ఆ రోజు ఉదయం 10-30 గం.లకు 3వ జెడిఆర్ స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షంగా తీర్మానించబడును.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదాతేది: 20-9-2023

వి.రవిశంకర్, బి.ఎ., బి.ఎల్.,
అడ్వకేట్ ఫర్ డిహెచ్ఆర్,
విజయవాడ.

IN THE COURT OF THE IInd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. NO. 102/2021

Between :
Rangana Naga Veera Venkata Vara Prasad ... Petitioner/Creditor
And
Anagani Padmavathi @ Murari Padmavathi & others ..... Respondents
2&3 Respondents :
R2) Murari Ajay @ Ajay Gowd, S/o. Late. Murari Veera Venkata Jaganmohan Rao.
R3) Murari Vijay @ Vijay Gowd, S/o. Late. Murari Veera Venkata Jaganmohan Rao.
Both are same R/o. Gayathri Estate, Pagolu Road, Challapalli, Krishna (Dist.)

పై నెంబరు ఐ.పి.లో 2 మరియు 3వ రెస్పాండెంట్స్‌కు పై నెంబరు ఐ.పి. నోటీసులు అమలు నిమిత్తం ది. 12-9-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదారోజున పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు Respondents 2&3 స్వయముగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 12-9-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మచిలీపట్నం
ది.05-09-2023

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
పిటీషనర్/ క్రెడిటార్ తరపున అడ్వకేట్.

IN THE COURT OF THE IInd ADDL. SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.P. NO. 103/2021

Between :
Nandam Ramadevi ... Petitioner/Creditor
And
Anagani Padmavathi @ Murari Padmavathi & others ..... Respondents
2&3 Respondents :
R2) Murari Ajay @ Ajay Gowd, S/o. Late. Murari Veera Venkata Jaganmohan Rao.
R3) Murari Vijay @ Vijay Gowd, S/o. Late. Murari Veera Venkata Jaganmohan Rao.
Both are same R/o. Gayathri Estate, Pagolu Road, Challapalli, Krishna (Dist.)

పై నెంబరు ఐ.పి.లో 2 మరియు 3వ రెస్పాండెంట్స్‌కు పై నెంబరు ఐ.పి. నోటీసులు అమలు నిమిత్తం ది. 12-9-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. కావున సదరు వాయిదారోజున పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు Respondents 2&3 స్వయముగా గానీ లేదా న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 12-9-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
మచిలీపట్నం
ది.05-09-2023

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
పిటీషనర్/ క్రెడిటార్ తరపున అడ్వకేట్.

IN THE COURT OF THE VII th ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. No. 70/2019 in I.A. No. 607/2019

Between
1) Cherukupalli Lakshmi Narasamma alias Sarada
2) Boddupalli Usha Gopal
3) Cherukupalli Lakshmana Roy Sastry
4) Ponnapalli Indumathi
5) Cherukupalli Chandra Sekhar
.... Petitioners / Plaintiffs
AND
Kunapareddy Sujatha and 2 others
To,
R2) Gadepalli Kameswara Rao, S/o Late Anantha Rama Murthy, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.
R3) Gadepalli Srivamshi, S/o Kameswara Rao, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.
... Respondents / Defendants

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు/ వాదులు మీపై Ad-interiam Injuction Orderను జారీ చేయమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకొని వున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం ది. 11-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియేయడమైనది.

విజయవాడ
ది.1-9-2023.

ధారా సత్యనారాయణ
పిటీషనర్ల తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ- 520002.
సెల్ : 94403 20435.

IN THE COURT OF THE VII th ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. No. 70/2019 in I.A. No. 606/2019

Between
1) Cherukupalli Lakshmi Narasamma alias Sarada
2) Boddupalli Usha Gopal
3) Cherukupalli Lakshmana Roy Sastry
4) Ponnapalli Indumathi
5) Cherukupalli Chandra Sekhar
.... Petitioners / Plaintiffs
AND
Kunapareddy Sujatha and 2 others
To,
R2) Gadepalli Kameswara Rao, S/o Late Anantha Rama Murthy, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.-500082
R3) Gadepalli Srivamshi, S/o Kameswara Rao, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.-500082
... Respondents / Defendants

పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్లు/ వాదులు దాఖలా ఆస్తిని ఇతరులకు విక్రయించకుండా Ad-interiam Injuction Order ఆర్డరు మంజూరు చేయమని పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసుకొని వున్నారు. సదరు పిటీషన్‌లో మీకు నోటీసు నిమిత్తం ది. 11-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియేయడమైనది.

విజయవాడ
ది.1-9-2023.

దారా సత్యనారాయణ
పిటీషనర్ల తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ- 520002.
సెల్ : 94403 20435.

IN THE COURT OF THE VII th ADDL. DISTRICT JUDGE, VIJAYAWADA
O.S. No. 70/2019

Between
1) Cherukupalli Lakshmi Narasamma alias Sarada
2) Boddupalli Usha Gopal
3) Cherukupalli Lakshmana Roy Sastry
4) Ponnapalli Indumathi
5) Cherukupalli Chandra Sekhar
.... Plaintiffs
AND
Kunapareddy Sujatha and 2 others
To,
2) Gadepalli Kameswara Rao, S/o Late Anantha Rama Murthy, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.-500082
3) Gadepalli Srivamshi, S/o Kameswara Rao, R/o D.No. 6-3-348/4, Dwarakapuri Colony, Panjagutta, Hyderabad.-500082
... Defendants

పై నెంబరు దావా వాదులు మీపై దావా షెడ్యూలు RS No. 122/1B, 122/2 దాఖలా 1500 చ॥ గ॥ నిడమానూరు గ్రామ పంచాయతీ ఏరియాలో విజయవాడ రూరల్ మండలం, కృష్ణాజిల్లా భూమికి వాదులు పూర్తి హక్కుదారులుగా డిక్లేర్ చేయమని మరియు ఇతర పరిహారములు కోరుచూ పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీరు కోర్టుకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనే నిమిత్తం ది. 11-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గాని లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియేయడమైనది.

విజయవాడ
ది.1-9-2023.

దారా సత్యనారాయణ
వాదుల తరపు న్యాయవాది,
గోపాలరెడ్డి రోడ్డు, గవర్నరుపేట,
విజయవాడ- 520002. సెల్ : 94403 20435.

అభివృద్ధి, సంక్షేమంలో వేగంగా పురోగతి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివద్ధి సంక్షేమ పథకాల అమలులో వేగవంతంగా పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి క్షేత్రాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, విశ్వకర్మ యోజన పథకం, విద్య, వైద్యం గహ నిర్మాణం, ఎన్నికలు, జగనన్నకు చెబుదాం, వైఎస్ఆర్ ప్రతిభ పురస్కారాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఈనెల 17వ తేదీన విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రకటిస్తారని 18 రకాల చేతివత్తికారుల ఎంపిక చేసే కార్యక్రమాన్ని ప్రారంభించాలన్నారు. వైయస్సార్ చేయూత నాలుగో విడత కార్యక్రమానికి సంబంధించి సంక్షేమ కార్యదర్శిల లాగిన్ లో వివరాలు పొందుపరచడం పెండింగ్లో ఉందని వెంటనే సంబంధిత ఎంపీడీవోలు ఏపీఎంలు చొరవ చూపి నిధులు మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గత జూలై మాసంలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఆగస్టు మాసంలో 39 కేంద్రాల్లో ప్రసవాలు జరిగాయని ఇకపై మొత్తం 50 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు తప్పనిసరిగా జరగాలని సూచించారు. ఇందుకోసం కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడ కీటకాల వలన గాని లేదా కలుషిత నీటి వలన గాని కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలన్నారు. జిల్లాలో బడి ఈడు పిల్లల స్థూల నమోదు నిష్పత్తి ప్రస్తుతం 97 శాతానికి చేరుకుందని మొత్తం నూరు శాతాన్ని త్వరలో పూర్తి చేయాలని సూచించారు. మనబడి నాడు నేడు పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. గహ నిర్మాణంలో రెండో విడత 5 లక్షల గహాల లక్ష్యాన్ని పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ లో ఉన్న ఫారం-6లోని 22,226 దరఖాస్తులు, ఫారం 7 లోని 24,735 దరఖాస్తులు, ఫారం-8లోని 30,550 దరఖాస్తులు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం ఇకపై ప్రతి బుధవారము, శుక్రవారం మండల స్థాయిలో జగనన్నకు చెబుతాను కార్యక్రమాన్ని నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమంలో మాదిరిగా ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించేందుకు కషి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ విసి హాలు నుండి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఏ పి డి పిఎస్ఆర్ ప్రసాద్, డిఐసి జిఎం వెంకట్రావు, డీఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డిఇఓ తహేరా సుల్తానా, సర్వ శిక్ష ఎపిసి ఫణి ధూర్జటి, సిపిఓ నారాయణ ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

దావాజీగూడెం స్కూల్ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-గన్నవరం: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దావాజీగూడెం ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది. ఎస్ఎఫ్ఐ గన్నవరం డివిజన్ కార్యదర్శి చిల్లర రాజేష్ మాట్లాడుతూ దావాజీగూడెం హై స్కూల్ కి నాడు నేడు కింద ఫేస్ వన్, ఫేస్ టు శాంక్షన్ అయిందన్నారు. దాదాపు విద్యా సంవత్సరం మొదలయ్యి మూడు నెలలు పూర్తవుతుంది. ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి చూసుకున్నట్లయితే శూన్యం. పాఠశాల క్రీడా మైదానం చిన్న వర్షాలకి చెరువులా మారిందన్నారు. విద్యార్థులు పాఠశాల కి చదువుకోవడానికి రావాలో లేక పాఠశాల క్రీడా మైదానం లో చేపలు పాముల్ని పట్టుకోవడానికి రావాలో అర్థం కానీ పరిస్థితిలో దావజీగూడెం హైస్కూల్ ఉందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు హైస్కూల్లో సమస్యలను పరిష్కరించాలని, నాడు నేడు పనులు పూర్తి చేయాలని, అర్హులైన విద్యార్థులందరికీ అమ్మబడి పడే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం లేని పక్షాన రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలకే శ్రీకారం చుడతామని హెచ్చరిస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో గన్నవరం డివిజన్ కార్యదర్శి చిల్లర రాజేష్, కమిటీ సభ్యులు సంజు, గిరి, గోపి, పాల్గొన్నారు.

కాలపరిమితి సర్క్యులర్‌ను రద్దు చేయాలి

ఎపి వెలుగు ఉద్యోగుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విఓఎల ఉపాధిని దెబ్బతీసే మూడు సంవత్సరాల కాలపరిమితి సర్యూలర్ ను వెంటనే రద్దుచేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఎపి. వెలుగు విఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విఓఎల 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ వెంటనే రద్దుచేయాలని, సి.బి.ఓ. హెచ్.ఆర్ పాలసి అమలు చెయ్యాలని,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఓఎల మెర్జ్ ఆపాలని, పెండింగ్ లో ఉన్న అన్నిరకాల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎపి. వెలుగు విఓఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముద్ద బోయిన రజిని, ప్రధాన కార్యదర్శి ఎం రజిని, మాట్లాడుతూ సంఘాలను విడగొట్టడం కలపడం లాంటి పనులు సెర్ఫ్ అధికారులే చేశారని, విఓల మెర్జ్చేయటం వలన వేలాది మంది విఓలకు ఉపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మానవ వనరులకు విఘాతం కలిగించటమేనన్నారు. విఓఏల ఉపాధికి నష్టం లేకుండా విఓల మెర్జ్ ను ఆపి, ఎక్కువ సంఘాలున్న విఓల నుండి తక్కువ సంఘాలున్న విఓలకి సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు 15 సంఘాల లోపు ఉన్న విఓల, విఓఏ లకు వేతనాలు చెల్లించలేదని కానీ విఓల మెర్జ్ మాత్రం చేసేసరాన్నారు. దీని వల్ల ఉపాధి కోల్పోయిన వారందరికీ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కేవీ గోపాల్ రావు, టి చంద్రపాల్ లు సంఘీ భావం తెలిపిన ఈ ధర్నా లో పెనమలూరు మండల అధ్యక్షురాలు జే ఝాన్సీ, గరికపాటి పార్థ శివ సాయి, పి భూలక్ష్మి, కరుణ పాల్గొన్నారు.

బందరు రూరల్ సిఐగా హబీబ్ బాషా

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: బందరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టరుగా (సిఐ) మోహమ్మద్ హబీబ్ బాషాను నియమిస్తూ ఏలూరు రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు జీవీజీ అశోక్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. హబీబ్ బాషా గతంలో స్థానిక ఆర్ పేట పోలీసు స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసరుగా పని చేశారు. ప్రస్తుతం రూరల్ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్వీ వీరయ్య గౌడ్ ను ఏలూరు రేంజ్ వీఆర్ కు బదిలీపై వెళ్లారు.

సాగు నీరందించాలని వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

దివిసీమలోని కాలువ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని జనసేన పార్టీ నాయకులు పులిగడ్డలోని ఇరిగేషన్ డిఈ రవికిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్లి డిఈని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, అశ్వరావు పాలెం గ్రామ ఉపసర్పంచ్ ఎక్కటి నాగరాజు, మండలి ఉదయ్, బచ్చు ప్రశాంత్, కడప ప్రభాకర్ పాల్గొన్నారు.

అజయ్‌కుమార్ ఆశయ సాధనకు కృషి

వర్ధంతి సభలో ఆర్.రఘు

ప్రజాశక్తి-మొవ్వ: ఆదర్శ కార్మిక నేత, అభ్యుదయవాది రావూరి అజయ్ కుమార్ ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు పేర్కొన్నారు. మండల పరిధిలోని చినముత్తేవిలో అమరజీవి రావూరి అజయ్ కుమార్ ప్రథమ వర్ధంతి సభ సిపిఎం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు అధ్యక్షతన జరిగిన సభలో పలువురు వక్తలు ప్రసంగిస్తూ దివంగత కామ్రేడ్ రావూరి అజయ్ కుమార్ నాయకత్వ పటిమను ,నిబద్ధతను, సేవాతత్వాన్ని గుర్తుచేసుకున్నారు. కార్మిక, శ్రామిక జన ,సమాజ ఉన్నతికి కామ్రేడ్ అజయ్ కుమార్ చేసిన కషిని శ్లాఘించారు. అమరజీవి అజయ్ కుమార్ స్ఫూర్తితో సమాజ ఉన్నతికి కషి చేయటమే ఆయనకు మిచ్చే నిజమైన నినాళి అని పేర్కొన్నారు.కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రావూరి రమేష్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడలోని వరుణ్ కార్డియాక్ మరియు న్యూరో సైన్సెస్ చైర్మన్ డాక్టర్ గుంటూరు వరుణ్, హాస్పిటల్ అడ్మిన్ వి. పద్మ ల పర్యవేక్షణలో వైద్య నిపుణులు, సిబ్బంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సిపిఎం నేతలు మద్దుల బసవయ్య, కరీముల్లా ,కాకి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న రఘు

ఖాళీ పోస్టులను భర్తీ చేయండి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడం లో అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయని డివైఎఫ్ఐ కన్వీనర్ తెల్లాకుల. బాజీ బాబు అన్నారు.డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పరిష్కరించాలని కష్ణాజిల్లా మచిలీపట్నంలో నిరుద్యోగ అభ్యర్థులతో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు లు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడం లో అటు కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ,అంబానీ లకు దోచిపెడుతున్నరన్నారు. జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అధికారులకు వస్తే రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానన్నాడు ఇంతవరకు ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదన్నారు. గ్రూప్స్ నోటిఫికేషన్ లేదు,కొత్త జాబ్ క్యాలెండర్ లేదన్నారు. ఇప్పటికైన ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు విజయభాస్కర్ మాట్లాడుతూ శాంతియుతంగా గాందేయ మార్గంలో మనం ఉద్యోగాలని సాధించుకున్నామని ఎస్ఎఫ్ఐ కలసి పనిచేస్తే విజయం తప్పక వరిస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం, అక్షయ్, సాయి, కీర్తి పాల్గొన్నారు.

ఆయాలకు కనీస వేతనం ఇవ్వాలి: సిఐటియు

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మున్సిపల్ స్కూల్లో పనిచేస్తున్న స్కూల్ ఆయాలకు కనీస వేతనం, క్యాజువల్ లీవులు అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు బూర సుబ్రహ్మణ్యం మున్సిపల్ పాలక వర్గాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ స్కూల్ ఆయాలు నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి చంద్రయ్యకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మునిసిపల్ స్కూల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు స్కూల్ ఆయాలు స్కూలు శుభ్రం చేయడం, మంచినీళ్లు పట్టటం, ఇంటింటికి తిరిగి పిల్లలను తీసుకు రావడం, మరలా సాయంత్రం ఇంటికి పంపించడం, స్కూల్ గేతులకు తాళం వేసేంత వరకు స్కూల్లోనే రోజంతా గడుపుతున్న వీరికి పార్ట్ టైం కంటిన్యూజెంట్ అనే పేరుతో కనీస వేతనం అమలు చేయని పరిస్థితి ఉందన్నారు. కనీస పీహెచ్ వర్కర్ వేతనాన్ని అమలు, జిల్లా కలెక్టర్ ఇచ్చిన మినిమం టైస్కేల్ ప్రకారం వేతనాలు అమలు చేయాలని, అలాగే మచిలీపట్నంలో 44 మంది పని చేస్తున్న స్కూల్ లలో ఆయాలు ఎక్కువ మంది మహిళలు ఉన్నారన్నారు. వీరికి కనీసం నెలకు ఒక రోజు క్యాజువల్ లీవ్ అమలు చేయాలని పాలక వర్గాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆయాలు కమిటీ అధ్యక్షురాలు కే మీనా కుమారి, కార్యదర్శి నాగమణి, కోశాధికారి వరలక్ష్మి, పుష్ప వల్లి పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాకు నివాళి

ప్రజాశక్తి-గుడివాడ: సేవే ధ్యేయంగా భావించి పునీతురాలుగా అయిన మథర్ దెరిస్సాను ప్రతి ఒక్కరూ ఆమె చూపిన సేవా మార్గంలో నడవాలనీ ఫాదర్ గుజ్జుల మైఖల్ అన్నారు. మంగళవారం మథర్ దెరిస్సా 26వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్ (ఆర్సిఎం), చర్చి వద్ద గల మథర్ ధెరిస్సా విగ్రహానికి ఫాదర్ మైఖల్, సహాయగురువు జాన్‌హరిస్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఏలేటి విలియం జోషి, జీవరత్నరాజు, రెబ్బా బాలరాజు, ఇంటి స్వామిదాసు, ఉపదేశికులు తోట క్రీస్తురాజు, భాస్కర్, కిరణ్, సబాస్టీన్, సిష్టర్స్ పాల్గొన్నారు. ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాల వద్ద ఉన్న మదర్ థెరిస్సా విగ్రహానికి దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు ఎంపీపీ తుంగల సుమతి దేవి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైద్యశాల సూపరిటెంట్ డాక్టర్ జై కుమార్, సింహాద్రి వెంకటేశ్వరరావు, రేపల్లె శ్రీనివాసరావు, షేక్ నజీర్ బాష, కనక సుబ్రహ్మణ్యం, కోడూరు సత్యనారాయణ పాల్గొన్నారు.

అవనిగడ్డలో...

అవార్డుతో బొండా జగన్మోహనరావు

చిత్రకారుడు జగన్మోహనరావుకు సర్దార్ పటేల్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సామాజిక అంశాలపై చిత్రాలను గీస్తున్న విజయవాడ హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు తాజాగా ప్రతిష్టాత్మక సర్దార్ పటేల్ ఎక్సలెన్స్ అవార్డు 2023 లభించింది. భోపాల్‌కు చెందిన టిజిహెచ్‌ఆర్‌ఎఫ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రకళ పోటీల్లో బొండాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. మంగళవారం పోస్టు ద్వారా ఈ అవార్డును అందుకున్న బొండా జగన్మోహనరావును పలువురు ప్రముఖులు అభినందించారు. గిరిజనుల జీవితాలను నాగరిక సమాజానికి పరిచయం చేస్తూ గిరిజనుల జీవితాలపై వందలాది చిత్రాలను చిత్రించిన బొండా జగన్మోహనరావు అనేక సమకాలీన సామాజిక అంశాలపై కూడా వందలాది చిత్రాలను గీశారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతు కళాకారులు సామాజిక జీవన విధానాలపై కూడా చిత్రాలను గీయడం ద్వారా ఆయా రంగాల అభివద్ధికి సహకరించాలని సూచించారు.

అత్యవసర చికిత్సతో పేగుల్లో మాగ్నెట్లు తొలగింపు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : పేగుల్లో 50 మ్యాగ్నెట్లు ఇరుక్కుని బాధపడుతున్న బాలుడికి నగరంలోని రెయిన్‌బో ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వంశీ శివరామరాజు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల రెయిన్ బో ఆసుపత్రి నందు మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్న బాలుడిని తమ ఆసుపత్రికి తీసుకురాగా ఆసుపత్రి ఎమర్జెన్సీ సిబ్బంది హుటాహుటిన బాబును వైద్య పరీక్షలను నిర్వహించి కడుపులో అన్య పదార్థం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు బాబు గత కొద్ది రోజులుగా మాగ్నెట్‌ల ఆట వస్తువులతో ఆడుతున్నట్లు తెలిపారు. ఆట వస్తువుల్లో మాగ్నట్ ఉండటం వలన వాటిని బాబు మింగినట్లు తెలిపారు. వెంటనే బాబుకు అత్యవసర చికిత్సను నిర్వహించి ప్రాణాలు కాపాడినట్లు తెలిపారు. ఎ.ఆర్.ఎం సహాయంతో దాదాపుగా 50 మాగ్నెట్లు బాబు పేగులలో నుండి బయటకు తీసినట్లు తెలిపారు. రంధ్రాలు మూసి, టెంపరరీ ఇలియొస్టమి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బాబు కోలుకున్నాడని తెలిపారు. చాలా మంది పిల్లలకు ఆడుకునే సమయంలో మాగ్నెట్‌తో కూడిన వస్తువులు ఇస్తుంటారని అలా చేయవద్దని వైద్యులు సూచించారు. విలేకరుల సమావేశంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివ సత్య ప్రసూన్, క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్, యూనిట్ హెడ్ గుణశేఖర్ పాల్గొన్నారు.

చికిత్స పొందిన బాలుడితో వైద్యులు

చెరుకూరి తరుణ్‌కు 'అశోకా ఎస్పైర్' అవార్డు

- సామాజిక సేవ, బాలబాలికల విద్యకు తోడ్పాటుతో గుర్తింపు
- 'ఇండస్ యాక్షన్' ద్వారా పలు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విభిన్న ఆలోచనలకుతోడు గొప్ప సాంకేతికతను ఉపయోగించి సమాజంలో అద్భుతాలు సష్టిస్తున్నారు విజయవాడకు చెందిన చెరుకూరి తరుణ్. ఇండస్ యాక్షన్ సంస్థ సీఈవోగా ఉన్న తరుణ్.. ఇటీవల ప్రఖ్యాత అశోకా ఎస్పైర్-2023 అవార్డుకు ఎంపికై అరుదైన ఘనత సాధించారు. మొత్తం సుమారు 4 వేల మంది సామాజిక వేత్తల సేవలను పరిశీలించి వారిలో 11 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేశారు. అవార్డుకు ఎంపికైన వారి జాబితాలో మన తెలుగు తేజం, విజయవాడకు చెందిన చెరుకూరి తరుణ్ పేరు రెండో స్థానంలో ఉండటం విశేషం. మొదటి స్థానంలో సమినా బానో ఉన్నారు. తరుణ్ గత కొన్నేళ్లుగా తన సంస్థ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కూడా సేవలందిస్తున్న తరుణ్.. 2015లో హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ఎమర్జింగ్ గ్లోబల్ లీడర్ అవార్డును అందుకున్నారు. 2019లో ఒబామా ఫౌండేషన్ అవార్డు స్వీకరించారు. 2022లో అమెరికాకు చెందిన లెగో ఫౌండేషన్ చేపట్టిన "బిల్డ్ ఏ వరల్డ్ ఆఫ్ ప్లే ఛాలెంజ్"కు తరుణ సంస్థ ఇండస్ యాక్షన్ ఎంపికైంది. అంతే కాకుండా.. లెగో ఫౌండేషన్ వారు.. ఆరేళ్లలోపు పిల్లల సంరక్షణ నిమిత్తం లెగో ఫౌండేషన్ వారు తరుణ్ సంస్థకు రూ.8.3 కోట్ల నిధులను అందజేశారు. తన కుమారుడు తరుణ్ అశోకా ఎస్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల ఆయన తండ్రి అజయ్‌కుమార్ చెరుకూరి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తరుణ్‌కు పలువురు అభినందించారు.

విద్యా హక్కు చట్టం అమలుకు 20 రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు

ఇండస్ యాక్షన్ సంస్థను 2013లో తరుణ్ చెరుకూరి ప్రారంభించారు. అప్పటి నుంచి బాలబాలికల విద్యకు తరుణ్ కషి చేస్తున్నారు. బడి ఫీజులు చెల్లించలేని పరిస్థితుల్లో ఏ పిల్లవాడు ఉండకూడదని... కేంద్రం 2009లో ప్రకటించిన విద్యా హక్కు చట్టం అమలుకు దాదాపు 20 రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో 5.8 లక్షల మంది పిల్లలకు ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించారు. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా దాదాపు 50 వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు.

ప్రభుత్వ భవనాలు పూర్తిచేయాలి : కలెక్టర్ డిల్లీరావు

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, పక్కన ఎస్ఇ వెంకటేశ్వరరావు...

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రాధాన్యత భవన నిర్మాణాల పురోగతిని పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన 268 గ్రామ సచివాలయాలు, 260 రైతు భరోసా కేంద్రాలు , 239 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు పనుల పురోగతిని సంబంధిత మండల ఇంజనీర్లతో సమీక్షిస్తూ నిర్దేశించిన గడువులోగా అన్ని ప్రాధాన్యత భవనాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంజనీర్లతో పనుల పురోగతిని తెలుసుకొని నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని ప్రాధాన్యత భవనాలను పూర్తిచేసి సంబంధిత శాఖల అధికారులకు అప్పగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా భవనాల స్టేజ్ కన్వర్షన్ పనులు వెంట వెంటనే జరిగేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ఛాలెంజ్ గా తీసుకొని శాఖల సమన్వయంతో పూర్తిచేయాలన్నారు. నిర్మాణ పనులలో ఎదురయ్యే ఇబ్బందులను స్థానిక ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. పనుల పురోగతిపై సంబంధిత కాంట్రాక్టర్లతో ఎప్పటికప్పుడు సంప్రదించుకొని స్టేజ్ కన్వర్షన్ పూర్తిచేయాలన్నారు. తుది దశలో ఉన్న నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి అప్పగించాలని కలెక్టర్ ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ యస్.ఈ ఎ. వెంకటేశ్వరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజీనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఉన్నారు.

ఎక్సెల్‌ప్లాంట్ పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : సింగ్ నగర్ ఎక్సెల్ ప్లాంట్ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగర కమిషనర్ ప్లాంట్‌లోని ఆధునికీకరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాంట్‌లో జరుగుతున్న వాటర్ ఫౌంటైన్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఎక్సెల్ ప్లాంట్‌కు రోజుకు ఎంత చెత్త వస్తుందని కంప్యూటర్ రూమ్‌లో సిస్టమ్‌లో తనిఖీ చేసి , చెత్త వేయింగ్ (వే బ్రిడ్జి) పని తీరును పర్యవేక్షించిన కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా దీనిలో నూతనంగా వేసిన రోడ్డును పరిశీలించారు. ఎక్సెల్ ప్లాంట్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇన్ఫర్మేషన్ పార్కు పనులను పరిశీలించి పార్కులో జరుగుతున్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు పలు ఆదేశాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్స్ పెక్టర్లు , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కమిషనర్, పక్కన ఇతర అధికారులు

స్టోన్‌ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తిచేయాలి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో జరుగుతున్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ డా.పి. సంపత్ కుమార్ అధికారుల ను ఆదేశించారు.జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న రెండవ దశ రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో రాళ్లు పాతే ప్రక్రియను మంగళవారం జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ విజయవాడ రూరల్ మండలం షాబాద్ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రెండవ దశ రీ సర్వేలో వివిధ దశలు పూర్తి అయిన గ్రామాలలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రీ సర్వే మొదటి దశలో జిల్లాలో 14 గ్రామాల్లో విజయవంతమైందని ఇదే స్ఫూర్తితో రెండవ దశ రీసర్వే కూడా రెవెన్యూ, సర్వే అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని ఆదేశించారు.స్టోన్ ప్లాంటేషన్ పరిశీలనలో జాయింట్ కలెక్టర్ తో పాటు రూరల్ తహశీల్దార్ జాహ్నవి, రెవెన్యూ ,సర్వే అధికారులు ఉన్నారు.

స్టోన్‌ప్లాంటేషన్‌పై సూచనలిస్తున్న జెసి

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : కులాంతర వివాహం చేసుకుని పోలీసులను ఆశ్రయించింది ఓ ప్రేమజంట. తుమ్మలపాలేనికి చెందిన స్వర్ణ రఘునాథ్, మధు శ్రీ దివ్య మంగళవారం ఇష్టపూర్వకంగా ఇబ్రహీంపట్నం ఆంజనేయ స్వామి దేవాలయంలో వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యుల నుండి రక్షణ కల్పించాలని ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించారు.

జూపూడి పంచాయతీని పరిశీలించిన కిలా

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఐఎస్ఓ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొరకు కేరళ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ (కిలా) నుండి ఐఎస్ ఓ జిల్లా కోఆర్డినేటర్లు కె. శిరిష, ఏఎం రషీద్, ఈశ్వరన్ నంబూతిరి, సి.బాలాజీ స్టేట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఐటి కమీషనర్ పిఆర్, ఆర్‌డి మంగళవారం పరిశీలించారు. అనంతరం మండల, పంచాయితీ అధికారులు కొన్ని సూచనలు సలహాలు మార్పులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం చేస్తున్న సభ్యులు

చిన్నారికి దీవెన ఫౌండేషన్ సహాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఎనిమిది రోజుల చిన్నారికి దీవెన ఫౌండేషన్ తనవంతుగా ఆర్థిక సహాయం అందించి వితరణ చాటుకుంది. వివరాల్లోకి వెళ్తే పుట్టిన ఎనిమిది రోజులకే చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో చిన్నారి సర్జరీ నిమిత్తం తల్లి రాణి దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించింది. దీంతో దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారు పాప ఆపరేషన్ నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని సోమవారం గ్రూప్ సభ్యులు ఏఎస్ఐ రామారావు, మహిళా కానిస్టేబుల్ సీతమ్మ వారి ఇంటికి వెళ్లి సహాయం అందించారు. పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కతజ్ఞతలు తెలియజేశారు.

ఫ్రీ ఫైర్ యాప్‌ను విడుదల చేసిన గరీనా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సింగపూర్ గ్లోబల్ గేమ్‌ల డెవలపర్, పబ్లిషర్ గరీనా ఫ్రీ ఫైర్ పేరుతో ప్రత్యేక యాప్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎం.శివకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు 5వ తేదీ నుండి ప్రత్యేకంగా డౌన్‌లోడ్ చేసుకోవడానికి అందుబాటులో ఉందని తెలిపారు. ఫ్రీ ఫైర్ సురక్షితమైన యాప్ అని ప్రత్యేకమైన కంటెంట్, ఫీచర్లు కలిగిఉంటుందని తెలిపారు. ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన గేమ్ ప్లే అనుభవం అందిస్తుందన్నారు. రానున్న కాలంలో చక్కటి ఆన్‌లైన్ యాప్‌లను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.